క్లుప్తంగా

గ్రంథాలయం ఏర్పాటుకు వినతి



వెంకటరమణారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సుధాకర్‌యాదవ్

మొయినాబాద్: మండల పరిధిలోని బాకారం గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డిని విన్నవించారు. ఈ మేరకు బుధవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం సన్మానించారు. బాకారం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు సుధాకర్‌యాదవ్ చెప్పారు. వెంకటరమణారెడ్డిని కలిసిన వారిలో వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, వినయ్‌రెడ్డి, మహేందర్ ముదిరాజ్ తదితరులున్నారు.

సీఐకి ఘన సన్మానం



సీఐని సన్మానిస్తున్న నట్‌రాజన్

షాద్‌నగర్‌రూరల్: బదిలీపై వెళ్తున్న షాద్‌నగర్ పట్టణ సీఐ నవీన్‌కుమార్‌ను బుధవారం వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, కౌన్సిలర్లు, నాయకులు సీఐ నవీన్‌కుమార్‌కు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఘనంగా పీవీ జయంతి



పీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చేవెళ్ల: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు దేశానికి చేసినసేవలు మరువలేనివని చేవెళ్ల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పెంటయ్య, ఆగిరెడ్డి, శైలజ, సమత, వీరేందర్‌రెడ్డి, పాండు, రాములు, మల్లేశ్, శంకర్, ఫరూక్ తదితరులు ఉన్నారు.

800 మందికి వైద్య పరీక్షలు



కాశిరెడ్డిగూడలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

షాద్‌నగర్: పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నమో ఆరోగ్యమస్తు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కడియాలకుంట, కాశిరెడ్డిగూడ, చింతగూడెం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వైద్యులు సుమారు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, లష్కర్ నాయక్, నర్సింహ యాదవ్, కృష్ణారెడ్డి, ప్రదీప్, నరేందర్‌రెడ్డి, సాయికుమార్, నందరాజు, తరుణ్, రాజు, కృష్ణయ్య, దినేశ్, ప్రవీణ్, కుర్మయ్య, రాజు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

ఎంఈఓ అక్బర్

శంకర్‌పల్లి: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలపై దృష్టి సారించాలని ఎంఈఓ అక్బర్ అన్నారు. బుధవారం జనవాడ జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో వాల్మీకి ఫౌండేషన్ సహకారంతో పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. వాల్మీకి ఫౌండేషన్ విద్యార్థుల అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, నర్సింగ్‌రావు, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, లలిత, విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల ఏర్పాటు ఏమాయె?

ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేస్తామని ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలు హామీలిస్తున్నాయి. దీంతో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశించారు. నేటికీ ఆ హామీలు అమలుకు నోచుకోక విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నా ఈ ఏడాది సైతం కళాశాల ఏర్పాటు కళగాలనే మిగులుతోందని వాపోతున్నారు.

- ప్రైవేటులో ఫీజుల భారం
- పదితోనే చదువు ఆపేస్తున్న విద్యార్థులు
- నెరవేరని ఎన్నికల హామీ



హోం మంత్రిగా ఉన్న సమయంలో కళాశాల ఏర్పాటుకు హామీ ఇస్తున్న సబితారెడ్డి

మొయినాబాద్: మహానగరానికి అతి చేరువలో ఉన్న మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలింది. ఎన్నో ఏళ్లుగా ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తాం అంటూ అన్ని పార్టీలు హామీలు ఇచ్చినా నేటికీ కార్యరూపం దాల్చడం లేదు. ప్రభుత్వ జూనియ ర్ కళాశాల లేకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో కొందరు ప్రైవేటు కళాశాలల్లో చేరినా.. ఎంతో మంది విద్యార్థులు పదితోనే విద్యనాపేస్తున్నారు. మండల పరిధిలో 15 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలల్లో ప్రతీ సంవత్స రం సుమారు 500మంది విద్యార్థులు పదో తర గతి పూర్తి చేస్తున్నారు. ఇంటర్ చదివేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల అందుబాటులో లే కపోవడంతో ప్రైవేటు కళాశాలలకు వెళ్తున్నారు. కొంత మంది దూర ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్తున్నా వారికి రవాణా సౌకర్యం సరిగాలేక ఇబ్బందులు పడుతున్నారు.

ప్రధాన పార్టీలకు ప్రచారాస్త్రం

కొన్నేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు అంశం ఎన్నికల హామీగానే మిగిలుతోంది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటి నుంచి సుమారు ఇరవై ఏళ్లకు పైగా స్థానిక ప్రజలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాన్ని ఎన్నికల ప్రచారంలో అప్పటి నుంచే వాడుతున్నారు. 2004, 2009 ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ్డాక 2014, 2018 ఎన్నికల్లోనూ మొయినాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు అంశాన్ని ప్రచారానికి ప్రధాన పార్టీలన్నీ వాడుకున్నాయి. ఎన్నికల తరువాత మాత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుపై ఎలాంటి ముందడుగు వేయలేదు. ప్రస్తుతం మళ్లీ ఎన్నికలు వస్తుండడంతో ఇప్పుడు మళ్లీ ఇదే అంశాన్ని ఎన్నికల అస్త్రంగా వాడుకోవడానికి అన్ని ప్రధాన పార్టీలు పావులుకదుపుతున్నాయి.

ప్రైవేటు యాజమాన్యాలే అడ్డుకట్ట?

స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో మండలంలోని విద్యార్థులంతా విధిలేని పరిస్థితుల్లో ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో చేరుతున్నారు. ఇదే అదునుగా భావించి ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతీ సంవత్సరం కొత్త ప్రైవేటు కళాశాలు పుట్టుకొస్తున్నాయి. ఈ ఏడాది మండలంలో ఓ కార్పొరేట్ కళాశాలే ప్రారంభమైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకుండా ప్రైవేటు కళాశాలల యాజామాన్యాలే అంతర్గతంగా అడ్డుకట్ట వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

ఎమ్మెల్యేకు ఐదుసార్లు విన్నవించాం



హైదరాబాద్‌కు కూత వేటు దూరంలో ఉన్న మొయినాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం దురదృష్టం. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేకు ఇప్పటికి ఐదు సార్లు వినతి పత్రం ఇచ్చాం. ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. త్వరలోనే సంతకాల సేకరణ చేపట్టి విద్యాశాఖ మంత్రిని కలుస్తాం. ఆ తరువాత దీక్ష చేపడతాం.

– శాపురం శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

పేదలు చదువుకు దూరం



పేద విద్యార్థులను ప్రభుత్వమే చదువుకు దూరం చేస్తోంది. మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రెండు పర్యాయాలు టీఆర్‌ఎస్ నాయకులు, మంత్రి కేటీఆర్ ఇక్కడ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు. దీన్ని బట్టి చూస్తే పేద విద్యార్థుల చదువుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతోంది.

– మాణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మొయినాబాద్

మానవాళి మనుగడకు చెట్లే ప్రధానం

టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

షాబాద్: మానవాళి మనుగడకు చెట్లే ప్రధానమని టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం వారు మండల పరిధిలోని హైతాబాద్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు నాటి ప్రకృతిని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురియాలంటే అడవుల శాతం పెరగాలన్నారు. ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎస్‌ఓ రాష్ట్ర కార్యదర్శి అనిల్ యాదవ్, రవికుమార్, గణేశ్, శివకుమార్, హెచ్‌ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలి

పేద విద్యార్థులను దాతలు ప్రోత్సహించాలని జెడ్పీటీసీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని హైతాబా ద్ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయురాలు మాధవి పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన పాఠశాల వి ద్యార్థిని టి.వైష్ణవికి రూ.8వేల నగదు అందజేశారు. 10 పాఠశాలలకు చెందిన 11మంది విద్యార్థులకు రూ.4వేల చొప్పున అందించిన ప్రతిభ అవార్డులను జెడ్పీటీసీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మి, ఎంఈఓ శంకర్ రాథోడ్, సర్పంచ్ మల్లేశ్, హెచ్‌ఎం విజయలక్ష్మి, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యాయులు జంగయ్య, చంద్రయ్య, సుదర్శన్ నాయకులు యాదయ్య, దేవేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, విద్యార్థులు తదితరులున్నారు.



ప్రతిభ అవార్డులు అందుకున్న విద్యార్థులు

గ్రామ కమిటీలతో పార్టీ బలోపేతం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

షాద్‌నగర్: గ్రామ కమిటీలతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌డ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కందివనం, పుల్చర్లకుంట గ్రామ కమిటీల నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధిచెప్పాలన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రాలు అందజేశారు. కందివనం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నర్సింలు, ఉపాధ్యక్షులుగా రతన్ నాయక్, రాందాస్, యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా యాదయ్య, సహాయ కార్యదర్శులుగా సుదర్శన్, ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. పుల్చర్లకుంట తండా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రమేశ్, ఉపాధ్యక్షులుగా వెంకటయ్య, తావుర్యా నాయక్, అమృనాయక్, ప్రధాన కార్యదర్శిగా లేవుడ్యా నాయక్, పాండు, సహాయ కార్యదర్శులుగా శంకర్, డాక్యా నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కందివనం గ్రామ కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

సీఎం ముందుచూపుతో 'కంటి వెలుగు'

మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్: సీఎం ముందు చూపుతోనే రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ... పేదలు కంటి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ... గత ఫిబ్రవరి 13న ప్రారంభమైన ఈ శిబిరాలను మున్సిపాలిటీ పరిధిలో నిర్విరామంగా కొనసాగించామన్నారు. రెండు బృందాలు 38వేల మందికి కంటి పరీక్షలను నిర్వహించినట్లు వివరించారు. కంటి సమస్యలున్న వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సరోజని ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంటి వెలుగు సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, కమిషనర్ వెంకన్న, వెంకట్‌రాంరెడ్డి, బచ్చలి నర్సింహ, ప్రేమలత, యుగేందర్, అడ్డు, డాక్టర్ జయప్రకాశ్, డాక్టర్ శ్వేత, ఆప్తమాలజిస్టు తుకారాం, సింధూజ, హెల్త్ సూపర్ వైజర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు సిబ్బందిని సన్మానించిన ప్రజాప్రతినిధులు

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

మొయినాబాద్‌రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసును మండల పరిషత్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌కు అందజేశారు. అనంతరం ఆయన పంచాయతీ కార్మికులతో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. వచ్చే నెల 6 నుంచి అన్ని మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడతామన్నారు. రాష్ట్రంలో 12,769 పంచాయతీల్లో దాదాపు 50వేల మంది పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా వీరు పనులు చేస్తున్నప్పటికీ వీరిని పర్మినెంట్ గానీ, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగులకు 30 శాతం పీఆర్సీ ప్రకటించినా పంచాయతీ కార్మికులను విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుదాస్, సాయిబాబా, పంచాయతీ యూనియన్ మండల నాయకులు ఆంజనేయులుగౌడ్, రాములు, నర్సింహులు, వెంకటేశ్, చంద్రశేఖర్, మాణిక్యం, రాజు, శ్రీను, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీస్ అందజేస్తున్న దేవేందర్, కార్మికులు

ఉచిత ఆటో సర్వీసు ప్రారంభం



ఉచిత ఆటో సర్వీసు ప్రారంభిస్తున్న అంజనేయులుగౌడ్, రాణి దంపతులు

మొయినాబాద్‌రూరల్: ప్రజల సౌకర్యార్థం బీఆర్‌ఎస్ బీసీ మండల అధ్యక్షుడు అంజనేయులుగౌడ్ ఉచిత ఆటో సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ సేవే మాధవ సేవని అందుకే చిన్నమంగళారం నుంచి హిమాయత్‌నగర్ వెళ్లే వారికి ఉచితంగా ఆటో సర్వీసును అందజేస్తున్నామన్నారు. తమ దంపతులిద్దరం రూ.8లక్షలు వెచ్చించి రెండు ఆటోలు కొనుగోలు చేశామని వివరించారు. ఈ మేరకు బుధవారం అంజనేయులుగౌడ్, రాణి రెండు ఆటో సర్వీసులను ప్రారంభించారు.

మేధావులంతా ఏకతాటిపైకి రావాలి



షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వ పథకాల పుస్తకాలను అందజేస్తున్న బీజేపీ నేతలు



షాబాద్: తిమ్మారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: నవ భారత నిర్మాణానికి మేధావులంతా ఏక తాటిపైకి రావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ నేతలు పట్టణంలోని పలువురు విద్యావేత్తలను కలిసి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందన్నారు. దేశంలో 74 విమానాశ్రయాలు అందుబాటులోకి వచ్చాయని.. ఐదేళ్లలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య రెట్టింపైందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి కేంద్రం బడ్జెట్‌లో 5.6శాతం నిధులు పెంచిందని వివరించారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి కేంద్రం లక్షల కోట్ల నిధులు ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో రహదారులు, మెట్రో ప్రాజెక్టులకు ప్రత్యేకంగా కేంద్రం నిధులు మంజూరు చేసిందని అన్నారు. రాష్ట్రంలోని రాచరిక పాలనను అంతమొందించేందుకు మేధావులంతా ఏకమై బీజేపీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందె బాబయ్య, పాపయ్యగౌడ్, వంశీకృష్ణ, వెంకటేశ్, బాలరాజు, సాయికుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో అభివృద్ధి పరుగులు

షాబాద్: ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో పరుగులు పెడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. 226వ బూత్‌లో మండల ప్రధాన కార్యదర్శి గుత్తి సురేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. నెల రోజుల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్‌గౌడ్, మాణెయ్య, అనంతం, శంకర్, సుమన్, రాజేందర్, రాజు, శ్రీవారి, కరుణాకర్, అనిల్, నితిన్, భిక్షపతి తదితరులున్నారు.

ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సురేశ్

సీఐ రామయ్యకు ఘనంగా వీడ్కోలు



నూతన సీఐకి స్వాగతం పలుకుతున్న ఇన్‌స్పెక్టర్ రామయ్య

నందిగామ: నందిగామ పీఎస్‌లో నూతన ఇన్‌స్పెక్టర్ సురేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రామయ్య బదిలీ కావడంతో ఆయనకు పోలీసు సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సురేశ్‌మాట్లాడుతూ.. శాంతి భద్రతలను కాపాడటంలో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామయ్యను సిబ్బంది పూలవర్షంతో సాగనంపారు.

విగ్రహావిష్కరణకు ఎంపీకి ఆహ్వానం

చేవెళ్ల: వచ్చే నెల 3న చేవెళ్లలో నిర్వహించే కురుమ సంఘం బహిరంగ సభ, దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని ఆహ్వానించారు. చేవెళ్ల జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.మాలతి ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు బుధవారం ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు సత్తి, ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు దయాకర్, సాయి, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులున్నారు.



ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డితో బీఆర్‌ఎస్, కురుమ సంఘం నాయకులు

అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న మహేశ్

బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేశ్

షాబాద్: ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదే మహేశ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యా లు పుస్తకాలు, యూనిఫాంల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎటువంటి గుర్తింపు లేకుండా తల్లిదండ్రులకు ఐ ఐటీ ఫౌండేషన్ అంటూ చెప్పి మోసం చేస్తున్నా రని ఆరోపించారు. ఎంఈఓ శంకర్‌రాథోడ్ స్పందించి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు. లేదంటే ఎంఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు శ్రీశైలం, విక్రమ్, శ్రీను, రాకేశ్, ఉపేందర్ తదితరులున్నారు.